

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 31 | అక్టోబర్ | 2023 | పేజీలు:9


# సీఎం కేసీఆర్‌కు ప్రజలు వీడ్కోలు చెప్పనున్నారు



- ఎన్నికలు జరగనున్న 5రాష్ట్రాల్లో కాంగ్రెస్ దే గెలుపు
- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న ముఖ్యనాయకులు

**హుజూర్‌నగర్,అక్టోబర్30,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు వీడ్కోలు చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, కాంగ్రెస్ 70స్థానాలకు పైగా గెలిచి సునామి సృష్టించి అధికారంలోకి వస్తుందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ 50సంవత్సరాల క్రితం నిర్మించిన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంపై మాట్లాడం సిగ్గు చేటని వేల కోట్ల రూపాయలతో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్ట్ సంవత్సర కాలంలోనే పిల్లలర్లు కృంగిపోవడం బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అక్రమాలకు పరాకాష్ట అన్నారు.సాగర్ ప్రాజెక్ట్‌లో సంవృద్ధిగా నీరు ఉన్న రైతులు సాగు చేస్తున్న పంట పొలాలకు సకాలంలో నీటిని విడుదల చేయకపోవడం దురదృష్టకరమ న్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీఎం కేసీఆర్ రైతులకు క్షమాపన చెప్పాలన్నారు. సోనియాగాంధీ దయవల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఎన్నికలు జరగనున్న 5రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని 2024మేలో కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపడతారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే అగడాలు, అవినీతి అక్రవమాలు పరాకాష్టకు చేరాయని పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వ ప్రైవేటు భూములను అడ్డుకోవడంతో పాటు ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు భనాయిస్తున్నారన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని అవినీతి అక్రమాలను మొత్తం బయటకి తీస్తామని హెచ్చరించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మండలలాలో ముఖ్య ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, సోసైటి డైరెక్టర్లు, మార్కెట్ కమిటీచైర్మన్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా హుజూర్‌నగర్ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, గరిడేపల్లి ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50వే ల మెజార్టీతో గెలుస్తానని కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సుముచిత స్థానం కల్పిస్తానని ముఖ్యనాయకులు, కార్యకర్తలు కొత్తగా వచ్చిన వారిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాముల శివారెడ్డి, యరగాని నాగన్న, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కువూర్‌దేశ్‌ముఖ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెక్కర వీరారెడ్డి,మిగతా 2లో...

# పార్టీ గుర్తులను కేటాయింపు సమయంలో అప్రమత్తంగా ఉండాలి



**సూర్యాపేట అక్టోబర్ 30 మనం ప్రతినిధి:** ఎన్నికల నేపథ్యంలో స్వతంత్ర్య అభ్యర్థులకు గుర్తింపులేని పార్టీల అభ్యర్థులకు గుర్తులను కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సూచించారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారులతో విడియోకాన్ఫిరెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే ,అధనపు క లెక్టర్‌లు ప్రియాంక, వెంకట్‌రెడ్డిలు పాల్గోన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్ర ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల అవుతుందని, 10న నామినేషన్ల స్వీకరణ ఆర్ఓ కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్న్ అధికారి కార్యాలయంలో సమయపాలన పాటించాలని, ఒకేరకమైన గడియారం ఉండాలని, వచ్చిన ప్రతి నామినేషన్ వివరాలు ఆన్‌లైన్‌యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఓటర్ జాబితాను ఎన్నికల్లో పోటీచేసే ప్రతి అభ్యర్థికి అందజేయాలని, తాజాగా అందుబాటులో ఉన్న ఫ్రీ గుర్తులను మాత్రమే అభ్యర్థులకు కేటాయించాలని, నామినేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత అవసరమైన బ్యాలెట్ పేపర్ల తయారీ బ్యాలెట్ యూనిట్లు పోస్టల్ బ్యాలెట్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని రకాల వసతులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, డీఎస్పీ నాగభూషణం, జడ్పీ సిఈఓ సురేష్, డిటిడిఓ శంకర్, ఎక్సైజ్ అధికారిని అనిత నోడల్ అధికారులు తదితరులు పాల్గోన్నారు.





**తండ్రి పేరుపై తప్పుడు కాగితాలు సృష్టించి భూమి కబ్జా!! 7లో**

**రోడ్డు వెడల్పులో దెబ్బతిన్న రోడ్డు** - పట్టించుకోని అధికారులు **4లో**


# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన..!

**సీఎం కేసీఆర్ ను ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయం అందించాలి..!**

**మిర్యాలగూడ నియోజకవర్గంలో సుమారు 3 వేల కోట్ల సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు ..!**

**సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాల రాకకు సీఎం కేసీఆర్ కృషి..!**

**శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



మిర్యాలగూడ అక్టోబర్ 30 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిందని ఎన్నికల వేళ ఇతర పార్టీల కల్లబొల్లి మాటలను విశ్వసించకుండా సీఎం కేసీఆర్ కు హ్యాట్రిక్ విజయం అందించాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మిర్యాలగూడ నియోజకవర్గంలో సుమారు రూ. 3 వేల కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసింద్రన్నారు. రైతు బంధు స్కీం ద్వారా రైతులకు రూ. 73 వేల కోట్లను అందజేసింద్రన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా రైతు బంధు, రైతు భీమా సహా ఇతర సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఉద్యమ నేత నుంచి సీఎంగా పాలన పగ్గాలు చేపట్టిన కేసీఆర్ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి చేసింద్రన్నారు. సీఎం కేసీఆర్ నిలబెట్టిన అభ్యర్థులందరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయల సాగర్ ప్రాజెక్టు పూర్తి కాగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తయ్యే దశకు చేరుకుందన్నారు. అందులో భాగంగానే డిండి ప్రాజెక్ట్ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలను అందించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. సాగర్ ఆయకట్టులో బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలకు వందల కోట్లు విడుదల చేయగా పనులు చేపట్టింద్రని చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగేందుకు బీఆర్ఎస్ కు విజయం కట్టబెట్టాలని సూచించారు.

## సీఎం కేసీఆర్‌కు ప్రజలు వీడ్కోలు చెప్పనున్నారు



(మొదటి పేజి తరువాయి)

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎండీ. నిజాముద్దీన్, ఈడుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్కే. సైదా, కౌన్సిలర్లు కస్తాల శ్రావన్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మి నాగరాజు, వెలిదండ సరితవీరారెడ్డి, కారెంగుల విజయవెంకటేశ్వర్లు, అమరబోయిన సతీష్, వీర్లపాటి గాయత్రిభాస్కర్, యడ్ల విజయ్, కడియాల రామకృష్ణ, పులిచింతల వెంకట్‌రెడ్డి, దుగ్గి వర్మ, మహేష్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు నామా ప్రవీణ్ గుండెపోటుతో మృతి



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 30 మనం న్యూస్ః** జిల్లా కేంద్రంలోని 43వ వార్డు కౌన్సిలర్ నామా అరుణ భర్త కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నామా ప్రవీణ్ సోమవారం గుండె పోటుతో హైదారాబాద్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ ముఖ్య అనుచరుడు ప్రవీణ్ మృత దేహం వద్ద బోరున విలపించారు. నిన్నటి వరకు తమతో తిరిగిన ఆప్తుడు ఒక్కసారిగా విగత జీవిగా కనిపించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల బావోద్వేనికి గురై కంటతడి పెట్టారు. అయితే ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యేల అభ్యర్థుల రెండవ జాబితాలో తన అభిమాన నాయకుడు రమేష్‌రెడ్డి పేరు ప్రకటించకపోవడంతో కొంత మనోవేదనకుగురై గుండెపోటుతో మృతి చెందారని, ఆ పార్టీ నాయకులు కొంతమంది చెవులు కొరుక్కుంటున్నారు.

## ఆత్మకూర్ వైస్ ఎంపిపి బిజెపిలో చేరిక



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 30 మనం న్యూస్ః** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపిలోకి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆ పార్టీ కండువ కప్పుకుంటున్నారు. సోమవారం ఆత్మకూర్ ఎస్ మండలానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన వైస్ ఎంపిపి నేరెళ్ల కేతమ్మవెంకన్నలు మంత్రి జగదీష్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు నచ్చక బిజెపిలోకి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరావు పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ..... కేసిఆర్ మాటలు నమ్మి రెండు సార్లు ప్రజలు మోసపోయారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని, నోటిఫికెషన్లు వేసి పరీక్షలు నిర్వహించకుండానే ప్రశ్నపత్రాలను అమ్ముకున్నారని, పేదలైన అర్హులందరికి డబుల్ బెడ్‌రూమ్‌లు ఇస్తానని చెప్పి, గృహలక్ష్మి అనే కొత్త పథకం పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. పెన్ పహడ్ మండల పరిధిలోని పలు గ్రామాలు, తండాలలో ప్రజా సంగ్రామ యాత్రను చేపట్టారు. పార్టీ కండువ కప్పుకున్నవారిలో గోగుల మధు, సకినాల వెంకన్న, వెంకన్న, ఆ పార్టీ నాయకులు పందిరి రామిరెడ్డి, సంద్యాల సైదులు, కరుణాకర్, వెంకట్‌రెడ్డి, అస్లాం, తదితరులు పాల్గోన్నారు.

## బహుజనులు చైతన్యవంతులు కావాలిః వట్టె జానయ్య



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 30 మనం న్యూస్ః** అగ్ర వర్ణాల చేతిలో రాజ్యాధికారం ఉండటంతో బహుజనులు వారి చేతిలో బానిసలు బ్రతుకుతున్నారని, ఇకముందైన బడుగుబలహీన వర్గాలు చైతన్య వంతులుకావాలని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జమ్మిగడ్డ మాజీ కౌన్సిలర్ కుంభం రజితనాగరాజు, బిజెపి మైనార్టీ నాయకుడు మీర్ అక్బర్ ఆయా పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు వట్టె జానయ్య ఆధ్వర్యంలో బిఎస్పీ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... నూటికి 95 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు రాజ్యాధికారం రాకుండా చేసి, కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. బహుజన వర్గాలకు సముచిత న్యాయం దక్కని అగ్రవర్ణాల పార్టీ అధికారంలోకి రాకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు.

## సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మళ్లీ మోసం చేయడానికి బీఆర్‌ఎస్ వాళ్లు వస్తున్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పెన్‌పహాడ్, అక్టోబర్30(మనం న్యూస్)ః** సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీజేపీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మహమ్మదాపురం, ధర్మపురం, రంగయ్యగూడెం, గాజుల మల్కాపురం, చిదేళ్ల గ్రామల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా సంగ్రామ యాత్రలో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించలేని దుర్మార్గమైన ప్రభుత్వం కేసీఆర్‌ని తెలంగాణ రాష్ట్ర కోసం 1200 మంది యువకులు చనిపోయారని ప్రజా వ్యతిరేకంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగుతుందని తెలిపారు. సొంత జాగా ఉంటే ఐదు లక్షలు ఇస్తామని సొంత జాగా ఉంటే ఐదు లక్షల ఇస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకోవడానికి సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారన్నారు. యాదవులకు గొర్రెల పథకం, మత్స్యకారులకు చేపల పథకం లాంటి పథకాలను ఆశ చూపి ఓట్లు వేయించుకుంటున్నారన్నారు. మత్స్యకారులకు అందజేస్తున్న చేప పిల్లలలో కూడా కమిషన్లు తీసుకుంటున్నారు. అనంతరం కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు చెందిన 50మంది కార్యకర్తలకు బీజేపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల రాములు, మండల నాయకుడు కట్కూరి కార్తీక్‌రెడ్డి, సలింగంటి వీరేంద్ర, చామకూరి వెంకటేష్, రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు





**గరిడేపల్లి, అక్టోబర్ 30, మనం న్యూస్ః** మండల పరిధిలోని గానుగబండ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారందరికి కండువాలు కప్పిన అనంతరం మాట్లాడుతూ.... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాకాల పరమేష్, గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు మంగళపల్లి నాగేంద్రబాబు, సీనియర్ నాయకులు అంజిరెడ్డి, రాంబాబు, సైదులు, వీరబాబు, శ్రీను, సతీష్, పార్టీలో చేరిన వారిలో వెంకటేష్, మైసయ్య, వెంకన్న, లచ్చయ్య, వినోద్, యేసు,దాసు, నరేష్, ఏడుకొండలు, వీరస్వామి ఉన్నారు.

**ఎల్బీనగర్ గ్రామం నుండి....** మండల పరిధిలోని ఎల్బీనగర్ గ్రామపంచాయితీ చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కర్నె సైదిరెడ్డి, కర్నె వీరారెడ్డిలు వారి అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్ పార్టీని వీడి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు సాముల వెంకట్‌రెడ్డి, యరగాని నాగన్న, ఈడుపుగంటి సుబ్బారావు, లింగయ్య, నాగిరెడ్డి, రజిత, రాఘవరెడ్డి, లింగారెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మాల్యాద్రి, వెంకన్నలు పాల్గొన్నారు.

## జరిగిన అభివృద్ధిని గుర్తించాలి



**సూర్యాపేట టౌన్ అక్టోబర్ 30 మనం న్యూస్ః** సూర్యాపేటలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతిమణి సునీత జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 16వ వార్డులో ఇంటింటికి బిఆర్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ. 3వేల అందించేందుకు సిఎం కేసిఆర్ మ్యానిఫెస్టోను రూపోందించారని, ప్రతి వార్డు, గ్రామాలలో మహిళ సంఘాలకు సొంత భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. మూసి మురుగు నీటి నుండి పట్టణ ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత మంత్రిదేనని అన్నారు.ఇవే కాకుండా అర్హులందరికి పింఛన్లు, రైతుబీమా, భూమిలేనివారికి కేసిఆర్ బీమా వర్తింపజేస్తామని హామి ఇచ్చారు.

## మాయమాటలతో ఇచ్చిన హామీలు నేరవేర్చని వైనం



**నడిగుడెం అక్టోబర్ 30 మనం న్యూస్ః** సిఎం కేసిఆర్ తన మాయమాటలతో ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా ఎన్నికల సమయం కావడంతో కొత్త హామీలంటు ప్రజలను మోసం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు. సోమవారం అంగవైకల్యంతో బాధపడుతున్న మండలకేంద్రానికి చెందిన పుల్లూరి రాముకు దాత సతీష్ ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు, పింఛన్‌లు ఇవ్వలేదని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో కేసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫమైందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని పేద, మద్యతరగతి ప్రజలు ఎన్నికలు కావడంతో ఓట్లు రాబట్టాలనే కొత్త పంథాను వెతుకుతువస్తున్నారని అన్నారు. కేసిఆర్ ఇప్పుడు చేసే ఏ జిమ్మిక్కును ప్రజలు నమ్మరని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి విజయ్, రాజు, గవాస్కర్, అంతయ్య, లింగయ్య, వీరయ్య, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్30(మనం న్యూస్)ః** రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఏపీఎం మల్లేష్ అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతుల ధాన్యంను వెంటనే నిర్వాహకులు కాంటాలు వేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీసీలు పద్మావతి, నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# అత్యధికంగా మార్కెట్‌కు ధాన్యం రాక



**తిరుమలగిరి,అక్టోబర్30(మనం న్యూస్):** తిరుమలగిరి మార్కెట్ యార్డుకు సోమవారం అత్యధికంగా వరి ధాన్యం వచ్చింది. ఆదివారం మార్కెట్ బంద్ ఉన్నందున రైతులు సోమవారం తీసుకొచ్చిధాన్యం 36993వచ్చింది. మార్కెట్ క్వింటాల ధర ఆర్ఎన్ఆర్ కరిష్ఠ ధర రూ. 2289/-, కనిష్ఠ ధర రూ. 2400/-, కనిష్ఠధర రూ. 2139/-, ఐఆర్ 6 గరిష్ఠ ధర రూ. 1943, కనిష్ఠ ధర రూ. 1819లు పలికింది.

**31న మార్కెట్ యార్డుకు సెలవు**

మార్కెట్ యార్డుకు అత్యధికంగా సరుకులు వచ్చినందున సరుకులు కాంటాఅయిన తర్వాత ఎగుమతులు దృష్ట్యా వాతావరణం భారీ తుపాన్ హెచ్చరికలు ఉన్నందున వ్యాపారస్తుల కోరిక మేరకు 31 మంగశారం రోజున మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించారు. రైతులు సెలవు రోజున మార్కెట్ యార్డుకు ఎలాంటి సరుకులు తీసుకరావద్దని మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ తెలిపారు. ఒకవేళ సరుకులను రైతులు తీసుకొచ్చినట్లయితే కమిషన్ దారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. తిరిగి మార్కెట్ 1న భుదవారం రోజున ఉదయం 5గంటల నుండి 10గంటల వరకు మాత్రమే సరుకులను మార్కెట్ యార్డు లోపలికి అనుమతించి క్రయ విక్రయాలు జరుగుతాయని తెలిపారు.

## చాకిరాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఎన్నిక



**నడిగూడెం, అక్టోబర్30(మనం న్యూస్):** మండలంలోని చాకిరాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సోమవారం చకిరాల గ్రామంలో నిర్వహించారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కమిటిని యూత్ కాంగ్రెస్ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేకూరి శివ, ఉపాధ్యక్షులు గంటెపంగు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిలుగా మాతంగి శ్రీను, యాతాకుల వెంకన్న, కోశాధికారిగా చేకూరి నాగరాజు, కార్యదర్శిలుగా యాతాకుల అంజి, నూకపంగు లింగస్వామి, మాతంగి సత్యం, ప్రచార కార్యదర్శిలుగా యాతాకుల అంజి, నూకపంగు లింగస్వామి, మాతంగి సత్యం, ప్రచార కార్యదర్శిలుగా పెరుమాల అశోక్, పులిపాటి సుధకార్, యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ నూతన అధ్యక్షులుగా యాతాకుల సునీల్, ఉపాధ్యక్షులుగా చేకూరి మహేష్, ప్రధాన కార్యదర్శి చేకూరి ఉదయ్, కోశాధికారి రాంపంగు ప్రశాంత్, ప్రచార కార్యదర్శి చేకూరి పురుషోత్తం, కార్యవర్గ సభ్యులుగా బండారు శివాజిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు హుజూర్‌నగర్‌కు సీఎం కేసీఆర్ రాక



### – సభాస్థల ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి



**హుజూర్‌నగర్,అక్టోబర్30,మనంన్యూస్:** 2023అంసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నేడు నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాధ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హజర్ కానున్నారు. ఆశీర్వాధ సభ ఏర్పాట్లు జనసమికరణ, సభ విజయవంతం కావడానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం బీఆర్ఎస్ ముఖ్యనాయకులకు, కార్యకర్తలకు దిశనిర్ధేశం చేశారు. సీఎం కేసీఆర్ ప్రసంగించనున్న సభ, హెలిప్యాడ్ స్థలాలలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. 2019 ఉప ఎన్నికల్లో గెలిచి హుజూర్‌నగర్ నియోజకవర్గానికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చానని 4వేల కోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలన్నారు. హుజూర్‌నగర్‌లో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ఓటమి భయంతోనే ఉత్తమ్ అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆశీర్వాధ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, దొడ్డా నర్సింహరావు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొంగరి మంగమ్మవీరారెడ్డి, గుండ్లపల్లి బ్రహ్మారెడ్డి, పచ్చిపాల ఉపేందర్, అట్లూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## భరతనాట్యంలో వరల్డ్ రికార్డు సాధించిన మనోజ్ఞ



**హుజూర్‌నగర్,అక్టోబర్30, మనంన్యూస్:** పట్టణంలోని గ్రీవ్‌వుడ్ పాఠశాలకు చెందిన తాటి మనోజ్ఞ ఇంటర్నేషనల్ కర్ణాటక మ్యూజిక్ అండ్ డాన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భాష సాంస్కృతి శాఖ కనకదుర్గమ్మ దేవాలయ శాఖ సంయుక్తంగా ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన భరతనాట్యం లైవ్ కాంటెస్ట్‌లో పాల్గొని అద్భుతమైన నృత్య ప్రదర్శన చేసినందుకు గాను పది ప్రపంచ రికార్డుల్లో తన పేరు నమోదు చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తుమ్మల మరెడ్డి విద్యార్థి మనోజ్ఞను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మనోజ్ఞ వరల్డ్ రికార్డు సాదించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కామినేని మరయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి అతులిత్‌ను ఆశీర్వదించిన బీసీ గురుకుల ఉపాధ్యాయులు



**నాగార్జునసాగర్ అక్టోబర్ 30 మనం న్యూస్:** నాగార్జునసాగర్ ఒకటవ వార్డు కౌన్సిలర్ మంగతా నాయక్ కుమారుడు మిర్యాలగూడ వైష్ణవి గ్రాండ్ నందు ఏర్పాటుచేసిన చిన్నారిఅతులిత్ మొదటి పుట్టినరోజు పురస్కరించుకొని బీసీ గురుకుల జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు చిన్నారిని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మూడోవ సారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



**జాజిరెడ్డిగూడెం, అక్టోబర్30(మనం న్యూస్):** రాష్ట్రంలో మూడోవసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. సోమవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు మామిడి బొందయ్య, కడారి నాగేంద్ర, బొబ్బలి వెంకన్న, బొబ్బలి లక్ష్మయ్యతో పాటు మరికొంత మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, కేవి, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేష్, ఉపసర్పంచ్ ప్రభాకర్, భూమయ్య, పులిచర్ల ప్రభు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామానుజన్ ఒలంపియాడ్ పరీక్షలో ఎస్పిఆర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**నకిరేకల్, అక్టోబర్ 31,(మనం న్యూస్):** ఇటివల జరిగిన రామానుజన్ ఒలంపియాడ్ పరీక్షలో నకిరేకల్ ఎస్పిఆర్ స్కూల్ చెందిన సిహెచ్.రామ్ సాయి, సిహెచ్.శ్రీజ, ఖ్యాతి, రమ్య శ్రీ, కార్తీక్,లినిత్ హాసన్, రిషిత, చైతన్య దీప్తి, అక్షయ్ కుమార్, ఋషి కుశల,వర్షిక ,మహెజబీన్,శ్రీజ, హర్షిత్,నబీహా నాన్,శ్రీమాన్ లు ఫైనల్ ఎగ్జామ్ కి అర్హత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ బి.కన్నయ్య గౌడ్ తెలిపారు.ఈ ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, విజినరి శ్రీపతి రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ సుందరి శివ రామకృష్ణ, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు వీరిని అభినందించారు.

## ఆర్థిక సహాయం



**దామరచర్ల సెప్టెంబర్ 30(మనం న్యూస్ ):** ధామరచర్ల మండలం గోన్య తండ కు చెందిన రమావత్ చందు గత కొన్ని రోజుల నుండి హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు ఇది తెలుసుకొని హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి వారికి 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎంపీటీసీ వీరనాయక్. సర్పంచ్ శారద సచిన్ . కొత్తపేట తండా సర్పంచ్ ప్రకాష్ నాయక్. కెసిఆర్ కాలనీ సర్పంచ్ యమున రాం సింగ్ .ఉప సర్పంచ్ శ్రీను నాయక్. PVRSS బ్రదర్స్.

## ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వేములపల్లి అక్టోబర్ 30( మనం న్యూస్ ):** రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందవచ్చని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రామలింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించే సమయంలో 17% కంటే తేమశాతం తక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే సమయంలో రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్, పట్టేదారి పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను తీసుకువచ్చి కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సమర్పించాలన్నారు. నాణ్యమైన వరి ధాన్యం ఏ గ్రేడ్ 2203, సాధారణ రకానికిరూ 2183 మద్దతు ధర పొందవచ్చున్నారు. కార్యక్రమంలో ఏపిఎం అనూక్, సీసీ రమణయ్య, జిల్లా సమైక్య అధ్యక్షురాలు కొంచెం నాగమణి, బుక్ కీపర్ దివ్య, సభ్యులు లూర్దమ్మ, సైదమ్మ, జానమ్మ, శ్రీలత,రైతులుతదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

### -ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు

### -డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 30 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుకున్నారని ప్రజల చూపు బీఆర్ఎస్ వైపు ఉన్నదని టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ మహేందర్రెడ్డి అన్నారు. సోమవారం గొంగిడి నిలయంలో రాజపేట మండలం వెంకటాపురం గ్రామం నుండి 50 మంది గుండాల మండలం మరిపడిగ గ్రామం నుండి యాభ మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో నాలుగు వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ వార్డు నెంబర్ నీల మధుసూదన్ సీనియర్ నాయకులు పురుషోత్తం సత్తిరెడ్డి ఎర్రోళ్ల రాజిరెడ్డి దగ్గుల కృష్ణారెడ్డి బిజెపి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటి వెంకన్న శ్రీను దూదిమెట్ల మల్లేష్ గుగ్గిళ్ళ నరసింహ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు యాదవ సంఘం నాయకులు ఉడత సంపత్ ఎల్లయ్య తో పాటు బీజేపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రజలు కేసీఆర్ మాటలు విని మోసపోవద్దు

### – బీర్ల ఐలయ్య







**యాదగిరిగుట్ట, అక్టోబర్ 30 (మనం న్యూస్)** ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు విని గతంలోనే మోసపోయారని మళ్ళీ కేసీఆర్ మాటలు విని ఆలేరు నియోజకవర్గ ప్రజలు మోసపోవద్దని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలం కందిగడ్డ తండాలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారంలో భాగంగా ఆలేరు మండలం లోని కందిగడ్డ తండ నుండి ప్రచారం ప్రారంభించారు. కంది గడ్డ తండా, గుండ్లగూడం, శివాలల్ తండా,పటేల్ గూడెం, శ్రీనివాసపురం, రాజనగరం, బైరాం నగర్,కొలనుపాక గ్రామాల వరకు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని మాట్లాడక ప్రజలను డైలమాలో పెట్టే విషయాలను మాట్లాడుతున్నాడని ప్రజలు గమనించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పేది చేస్తుందని సోనియా రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేసి చూపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజలు,పెద్ద ఎత్తున్న స్వాగతం పలుకుతున్నారు. మహిళలు తిలకం దింది మంగళారతులు పడుతున్నారు.కాగా చేరికలు పర్వం కొనసాగుతుంది. బొమ్మలరామరం మండలం యావపూర్ నుండి,ఆలేరు మండలం కొలనుపాక గ్రామం నుండి ముదిరాజ్ సంఘం సభ్యులు,ఆలేరు పట్టణం నుండి,శ్రీనివాస్ పూర్ గ్రామం నుండి,బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ లోకి చేరారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.ఆలేరు ప్రజలు కేసీఆర్ మాయమాటలకు మోసపోరని. ఆలేరు నియోజకవర్గంలో కొత్త రోడ్లు దేవుడెరుగు, కనీసం పాడైన రోడ్లకు మరమత్తులు చేసే దిక్కు లేదన్నారు..ఉద్యమకారులను పక్కకు నెట్టి డబ్బు ఉన్నోళ్లను పక్కన కూర్చోబెట్టుకుని ఎమ్మెల్యే సునీత నీచ రాజకీయాలు చేస్తోంది.ఈ సారి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీర్ల ఐలయ్య ప్రజలను ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఆశీర్వాద సభను విజవంతం చెయ్యండి: నల్లమోతు భాస్కరరావు

**దామరచర్ల సెప్టెంబర్ 30(మనం న్యూస్):** రేపు మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ మైదానంలో కేసీఆర్ గారి ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న గౌరవ పెద్దలు శాసనసభ్యులు శ్రీ నల్లమోతు భాస్కరరావు గారు,మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ తిరునగర్ భార్గవ్ గారు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభిమోజు నాగార్జున చారి గారు మరియు రేపు జరిగే కెసిఆర్ సభకు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి కెసిఆర్ గారిని ఆశీర్వదించ వలసిందిగా మరియు విజయవంతం చేయవలసిందిగా పత్రిక ముఖంగా కోరుతున్న నల్లమోతు భాస్కరరావు గారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**వలిగొండ, అక్టోబర్ 30 (మనం న్యూస్):** వలిగొండ మండలంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో వెంకటాపురం, ముద్దాపురం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నుండి 50 మంది బిఆర్ఎస్ పార్టీలో సోమవారం ఎంపీటీసీ సామ రాంరెడ్డి, వెంకటాపురం సర్పంచ్ కొత్త నరసింహ ఆధ్వర్యంలో పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి వీరికి గులాబీ కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ శాఖ అధ్యక్షులు జెట్టి నరేష్, మాజీ సర్పంచ్ ఆకుల వెంకన్న, ఎలగందుల రవీందర్, పద్మయ్య, నాగయ్య పాల్గొన్నారు. చేరిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుముల నర్సిరెడ్డి, వార్డు మెంబర్లు జాల ఉశయ్య, లోడంగి రవి, నాయకులు కాడిగళ్ల శంకరయ్య, కంబాల వెంకటేశం, జక్కల నరసింహ, జక్కాల మహేష్, కర్ణ కంటి కృష్ణ, జక్కాల మధు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పులో దెబ్బతిన్న రోడ్డు

### – పట్టించుకోని అధికారులు



**వలిగొండ, అక్టోబర్ 30 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పూర్తిగా దెబ్బతిని అనేక ప్రమాదాలు సంభవిస్తున్న పట్టించుకున్న నాథుడు కరువయ్యాడు. మూసి బ్రిడ్జి నుండి బస్టాండ్ సమీపంలోని దాసిరెడ్డిగూడెం వెళ్లే మార్గం వరకు 12 కోట్ల వ్యయంతో రోడ్డు వెడల్పు పనులను దాదాపు నాలుగు నెలల క్రితం చేపట్టారు. కానీ అట్టి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వారిది అతి తొందరలో అసెంబ్లీ ఎన్నికలకు ముందే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్‌ను, అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ ఆదిలోనే హంసపాదం అన్న ట్లుగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా విస్తరణ పనులు నత్త నడకన సాగాయి. దాదాపు నాలుగు నెలల క్రితం ప్రారంభమైన పనులు మూసి బ్రిడ్జి నుండి వలిగొండ మెయిన్ రోడ్ వరకు మాత్రమే ఇరువైపులా యంత్రాలతో మట్టిని తొలగించి కంకర వేసి తొక్కించి చేతులు దులుపుకున్నారు. కానీ పూర్తిస్థాయిలో పనులు చేయించడంలో అధికారులు విఫలమయ్యారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేగాక యంత్రాలతో రోడ్డు పక్కన త్రవ్వడంతో పెద్దపెద్ద గోతులు ఏర్పడి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పట్టణ కేంద్రంలోని ఎస్ వి వైన్స్ సమీపంలో మెయిన్ రోడ్డు ఎడ్జ్ ప్రక్కన మోకాలు లోతు గోతి ఏర్పడడంతో అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రెండు రోజుల క్రితమే ఒక ద్విచక్ర వాహనం రోడ్డుపైకి దిగుతుండగా ఆ గోతి కనిపించకపోవడంతో అక్కడే పడిపోయాడు. ఇంకా ఈ గోతి వద్ద బైకులతోపాటు ఆటోలు, ఈ మార్గం గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారు. ఎన్ని ప్రమాదాలు జరుగుతున్న అధికారులు మాత్రం తమకేమీ తెలియనట్లుగానే వ్యవహరిస్తున్నారు. కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ద్విచక్ర వాహన దారుల ప్రాణాలు గాల్లో కలిసిపోయే ప్రమాదం ఉంది. ఒక పట్టణ కేంద్రంలో ఇంత పెద్ద గోతి ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాద సంఘటన ప్రక్కనే ఎస్వీ వైన్స్ కూడా ఉంది ఎంతోమంది మద్యం ప్రియులు మద్యాన్ని కొనుగోలు చేయడానికి ఇక్కడికి వస్తుంటారు. దీంతో ప్రమాదాలు మరింత ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నందున తక్షణమే అధికారులు స్పందించి గోతిని పూడ్చాలని వలిగొండ ప్రజలు డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను చూసి ప్రజలే గెలిపిస్తారు పైళ్ల





**వలిగొండ, అక్టోబర్ 30 (మనం న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సోమవారం సాయి నగర్ కాలనీ, విద్యానగర్ కాలనీ అదేవిధంగా మెయిన్ రోడ్డుపై ఉన్న షాపులు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ఆశీర్వదిస్తారని, అంతేకాకుండా రేపు రాబోయేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని అన్నారు. ప్రజలు గెలిపిస్తే మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని, నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతరం సాయి గణేష్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటాపురం ముద్దాపురం గ్రామాలకు చెందిన పార్టీల నుండి 50 మంది ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు మొగుళ్ల శ్రీనివాస్, వంగల వెంకన్న గౌడ్, ఎంపీటీసీ సామ రాంరెడ్డి, పల్సం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మామిళ్ల రత్నయ్య, ఎమ్మె లింగస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవల్లి శాంతికుమార్, పోలేపాక బిక్షపతి, కొత్త నరసింహ, ఆకుల వెంకన్న, వివిధ గ్రామల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి చేరికలు



**దామరచర్ల సెప్టెంబర్ 30(మనం ):** దామరచర్ల మండలం కొండ్రపోలు గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్, బిజెపి పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు గారు బిఆర్ఎస్ లో చేరిన వారికి గులాబీ కండువాలు వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్ రావు గారు మాట్లాడుతూ. సీఎం కేసిఆర్ నాయకత్వాన్ని బలపరిచేవిధంగా యువత బిఆర్ఎస్ లో చాలా సంతోషంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులవుతున్నారన్నారు. మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జున చారి, బిఆర్ఎస్ నాయకులు కొడాలి ప్రభాకర్ రావు, పరంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే ధ్యేయంగా పనిచేయాలి: ఎంపీపీ భవాని పవన్ కుమార్



**చింతపల్లి అక్టోబర్ 30 (మనం న్యూస్):** దేవరకొండ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నేనావత్ బాలునాయక్ ఎన్నికల్లో గెలిపించడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్ అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర(మాల్) వూరే యాదయ్య గార్డెన్లో గొడకొండ్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అంగరేకుల గోవర్ధన్ మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో భూస్థాపితం చేసేందుకు అందరూ సహకరించాలన్నారు. కెసిఆర్ కుటుంబ పరిపాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వురే లక్ష్మణ్, ఎండి. మజహర్ అలీ బేగ్ రామిని నగేష్, మద్దేల కృష్ణ, అంగిరేకుల జగదీష్, సింగిల్ విండో డైరెక్టర్ వీరమల శ్రీనివాస్, ఎండి. రషీద్, ఇమ్రాన్ రహీమ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**వలిగొండ, అక్టోబర్ 30 (మనం న్యూస్):** వలిగొండ మండలం జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పిసాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు సోమవారం భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాకిటి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణ చేయడం సరి కాదు: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణం



**చింతపల్లి అక్టోబర్ 30 (మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని కుర్మేడ్ గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ పై స్థానిక బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణం పేర్కొన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..... మహిళా సర్పంచ్ పై అసభ్యకరంగా వ్యవహరించి బీఆర్ఎస్ లోకి చేరిన తర్వాత అభివృద్ధి కోసం నిధులు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి మోసం చేయడం భావ్యం కాదన్నారు. డబ్బు అహంకారంతో ఇష్టారాజ్యంగా మాట్లాడడం సమంజసం కాదని ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులకు ఓట్లతో తగిన గుణపాఠం చెప్పవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతం సంజీవరెడ్డి , యువ నాయకులు కొండూరు పవన్ కుమార్, వైసిపి ఎంపీపీ యాచారం యాదగిరి, కాసారం శ్రీనివాసు, సహకార సంఘం చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యుడు హరిలాల్ నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యుడు మునుకుంట్ల శేఖర్గౌడ్, గడ్డం పురుషోత్తం రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ కొప్పుల జంగయ్య గౌడ్, రవీందర్ గౌడ్, వార్డు సభ్యులు పెంటమల్ల జంగయ్య, పోలనేని అయోధ్య, కొన్ రెడ్డి రాములు, వెంకటంపేట జంగయ్య, చిక్కండ జంగయ్య, చిలువేరు జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన వేముల వీరేశం



**చిట్యాల, అక్టోబర్ 30(మనం న్యూస్):** చిట్యాల పట్టణానికి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకుడు దూదిమెట్ల శివకుమార్, దూదిమెట్ల మహేష్ ల తండ్రి దూదిమెట్ల రమేష్ దశదినకర్మ సోమవారం చిట్యాల లో జరిగింది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, నాయకులు బట్టు ఐలేష్, ఎండి ఇబ్రహీం, నీలకంఠం నరేష్ తదితరులు ఉన్నారు.

## ఎంపీ కోమటిరెడ్డి సమక్షంలో 150 మంది కాంగ్రెస్



**నల్లగొండ అక్టోబర్ 30 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందడంతో పాటు గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ మండలంలోని దోమలపల్లి కుదవన్పూర్ గ్రామాలకు చెందిన 150 మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఆయన హస్తం కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. నల్గొండ నియోజకవర్గంలో గుంతలు పడిన రోడ్లకు కనీసం మట్టి కూడా పోయలేదని విమర్శించారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, ఎంపీటీసీ వంగూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరగా ఈ కార్యక్రమంలో యాళ్ళ రవీందర్ రెడ్డి, మేడి శేఖర్, మాధగోని వెంకన్న, పెద్దిరెడ్డి, సురేందర్ రెడ్డి , సైదిరెడ్డి, మంగదొడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**వలిగొండ, అక్టోబర్ 30 (మనం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మోతే మల్లేశం, మోతే సాంబ, మోతే వెంకటేశం ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి 30 మంది భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి, భువనగిరి ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, వంగాల వెంకన్న గౌడ్, ఎంపీటీసీ పల్సం రమేష్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పడమటి మమత, మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు మద్దెల మంజుల నాగరాజు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కారు జోరు

### శాసనసభ్యుడు నోముల భగత్



**మాడుగులపల్లి అక్టోబర్30 సూర్య న్యూస్** మాడుగులపల్లి మండల పరిధిలో నాగార్జునసాగర్ నియోజకవర్గం అభంగాపురం పూసలపాడు గజాలపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ కుమార్, అభంగపురం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కార్యకర్తలు కోలాట బృందాలతో డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులకు ఇచ్చిన సంక్షేమ పథకాలతో బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రాబోతుందని,నాగార్జునసాగర్ గడ్డమీద రెండోసారి గులాబీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నేనే ముఖ్యమంత్రి అని చెప్పుకునే జానారెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్సీఎంసీ కోటి రెడ్డి,రాంచందర్ నాయక్, బహునూతల నరేందర్, బట్టు అర్జున్ రెడ్డి,సర్పంచ్ రామచంద్రమ్మ,గంగాధర్,కృష్ణయ, నిడమనూరు మార్కెట్ డైరెక్టర్, దిలీప్, కాసిం,రాంబాబు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం:-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్

**భూదాన్ పోచంపల్లి,అక్టోబర్30(మనం న్యూస్):**-మున్సిపల్



కేంద్రంలోని 11వ వార్డు కేకే వీధి మరియు ప్రగతి నగర్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్ పాల్గొని వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయమని ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విస్మరిస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీత సుధాకర్, ప్రధాన కార్యదర్శి జినుకుల జయసూర్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి వెంకటేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్ ఎన్ ఎస్ వి ఐ పట్టణ అధ్యక్షులు కుక్క అరుణ్ కుమార్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జింకల కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గ్యార సందీప్ కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రెటరీ చేరాల సుధీర్, పట్టణ మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కుడికాల సృజన, 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కర్నాటి సుధారాణి, 11వ వార్డు అధ్యక్షుడు కర్నాటి బాలరాజ్, వేముల పాండు, సూరపల్లి రాము, గునిగంటి సుభాష్ రుద్ర చందు, పెంట నవీన్, భోగభాను, సూరపల్లి సుధాకర్, వేముల శీను, గంజి దామోదర్, బడుగు శివ, గంగాదేవి మహేష్, కుసుమరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ పార్టీ నల్లగొండ నియోజకవర్గం ఇన్చార్జిగా లోకనబోయిన రమణ ముదిరాజ్

**నల్గొండ అక్టోబర్ 30 (మనం న్యూస్):** బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా ముదిరాజు మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యువనేత బీసీ బిడ్డ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన లోకనబోయిన రమణ ముదిరాజ్ గారిని నియమించడం జరిగింది ఈ సందర్భంగా నూతనంగా ఎంపికయిన బిఎస్పీ పార్టీ నల్లగొండ అసెంబ్లీ ఇంచార్జ్ లోకనబోయిన రమణ ముదిరాజ్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించినటువంటి జిల్లా కమిటీ సభ్యులు అసెంబ్లీ కమిటీ సభ్యులు వివిధ మండలాల అధ్యక్షులకు మరియు బీసీ ముదిరాజ్ సంఘం నుండి వచ్చినటువంటి నాయకులకు అందరికి కూడా ఉద్యమాభి వందనాలు తెలియచేస్తూ నల్లగొండ నియోజకవర్గంలో సబ్బండ వర్గాలను కలుపుకోని నీలి జెండాను ఎగరవేస్తానని మహాత్మా జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ మన్యవార్ కాన్సిరాం గారి



సిద్ధాంతాలను పునికి పుచ్చుకున్నటువంటి బహుజన్ సమాజ్ పార్టీ తరపున అందరినీ కలుపుకొని నల్లగొండ నియోజకవర్గంలో బిఎస్పి జెండాను ఎగరవేసి అసెంబ్లీకి వెళ్ళటానికి బీసీ నాయకునిగా ముందుంటానని తెలియజేస్తున్నానన్నారు, అదేవిధంగా నల్లగొండలో నియోజకవర్గ ప్రజలకు బీసీ బిడ్డగా మేము బహుజన్ సమాజ్ పార్టీలోకి వస్తున్నాము మీరు కూడా వివిధ పార్టీలో ఉండి అధికార పార్టీ యంత్రాంగానికి బానిసలుగా ఉన్నటువంటి మీరందరూ కూడా బహుజన్ సమాజ్ పార్టీలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం, బీసీలకు న్యాయం చేసే పార్టీ ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే నని ఖచ్చితంగా రేపు జరగబోయే ఎలక్షన్లో నీలి జెండా ఏనుగు గుర్తుకు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఇట్టి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఇన్చార్జీలు పంబాల అనిల్ కుమార్, ఆదిమల్ల గోవర్ధన్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీం ప్రసాద్ ప్రధాన కార్యదర్శి కత్తుల కాన్సిరాం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒంటెపాక యాదగిరి మైనార్టీ నాయకులు షేక్ చాంద్ పాష గారు జిల్లా ఈసీ మెంబర్ గార మారయ్య నల్లగొండ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి చింత శివరామకృష్ణ అంకేపాక శ్రీనివాస్ మరియు నూతనంగా అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పెరిక అభిలాష్ ప్రధాన కార్యదర్శి సూరారం రాంప్రసాద్ గారు మండల అధ్యక్షులు బొజ్జ నరసింహ కొండా నరేందర్ లింగస్వామి భాను ప్రసాద్ అభినవ్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**భూదాన్ పోచంపల్లి,అక్టోబర్30(మనం న్యూస్):**- మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాజీ పి ఎస్ ఎ ఎస్ మాజీ అధ్యక్షులు పకీరు మల్లారెడ్డి, దయాకర్ రెడ్డి ,నర్సిరెడ్డి, కందడి యాదిరెడ్డి, గట్టు రామిరెడ్డి, పకీరు మధుసూదన్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, కందగట్ల నరసింహారెడ్డి, ఏలూరు బాల్ రెడ్డి, మన్నే వెంకటరెడ్డి, మన్నే జంగారెడ్డి, పకీరు మల్లారెడ్డి కర్ణాటక ఎమ్మెల్యే శ్రీనివాస్, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, డిసిసి వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి, పి ఎస్ ఎఫ్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రఘుమారెడ్డి, భూపాల్ రెడ్డి ,నర్సిరెడ్డి, గుణిగంటి రమేష్ గౌడ్, గుండు ఉప్పలయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి జైలు శిక్ష

కోదాడ,అక్టోబర్ 30మనం న్యూస్: తాను తీసుకున్న రుణం తీర్చేందుకు చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తి కి ఒక ఏడాది జైలు శిక్ష విధిస్తూ కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాం సుందర్ సోమవారం తీర్పు చెప్పారు.ఈ కేసు కు సంబందించిన వివరాలిలా వున్నాయి.కోదాడ పట్టణానికి చెందిన గంటా సత్యనారాయణ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ తుమ్మలపల్లి భాస్కర్ కు 31 లక్షల 50వేల రూపాయలు అప్పుగా ఇచ్చాడు.ఈ అప్పును తీర్చాలని సత్యనారాయణ కోరగా చెక్కును ఇచ్చాడు.కాగా ఆ చెక్కును మార్చుకునేందుకు సత్యనారాయణ ప్రయత్నించగా ఆ ఖాతా లో డబ్బు లేదని,చెక్కు చెల్లదని బ్యాంక్ అధికారులు నిర్ధారించారు.దీనితో సత్యనారాయణ కోదాడ కోర్టును ఆశ్రయించారు.ఈ సంఘటన పై ఇరు వైపులా వాదనలు విని,సాక్ష్యాధారాలు పరిశీలించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాం సుందర్ తుమ్మలపల్లి భాస్కర్ చెల్లని చెక్కు ఇచ్చినట్లు నిర్ధారించారు.దీనితో భాస్కర్ కు ఒక ఏడాది జైలు శిక్ష తో పాటు తీసుకున్న మొత్తానికి రెండు రెట్లు(63 లక్షలు) సత్యనారాయణ కు చెల్లించాలని తీర్పు వెలువరించారు.కాగా సత్యనారాయణ తరుపున సీనియర్ న్యాయవాది ఎస్. రాధాకృష్ణ మూర్తి తన వాదనలు వినిపించారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో కుంభం కీర్తి రెడ్డి




**భువనగిరి, అక్టోబర్ 30 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం భువనగిరి పట్టణంలో కుంభం కూతురు కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక 27, 28 వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని కి విచ్చేసిన కీర్తి రెడ్డికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, కౌన్సిలర్లు కైరంకొండ వెంకటేష్, నజీమా సల్లావుద్దీన్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వారికి అపూర్వ స్వాగతం పలికారు. ముందుగా సీతారాముల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అనంతరం వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి వస్తున్న స్పందన చూస్తే కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. పార్టీ పథకాలతో బడుగు బలహీన వర్గాల పేదల మైనార్టీలకు కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో పేదలు బ్రతికే రోజులు లేవని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సామాన్యునికి బ్రతికే పరిస్థితులు లేవని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో నూతన పథకాలు వందశాతం అమలవుతున్నాయని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు జరుగుతుందని దీంతో కాంగ్రెస్ పార్టీ పేదల కష్టాలను తొలగిపోనున్నాయని అన్నారు. పథకాల పైన ప్రత్యక్ష పార్టీలు ప్రజల్లో చేస్తున్న దృశప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. నియోజకవర్గ ప్రజలే తమ కుటుంబ సభ్యులుగా భావించి అన్ని వేళలో నేనున్నానంటూ నిస్వార్థ సేవలు అందిస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని ఓటరు దేవుళ్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ప్రజలు ఆమె మాటలను వినడానికి వచ్చి ఆసక్తి కనపరిచారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, జిల్లా కార్యదర్శి ఎండి మజార్, మహిళా నాయకురాలు కాలేరు శ్రీలత, ఆవేశ్ చిస్తి, ఆబేద్, నజీర్, తాడూరు నరసింహ, నక్కల ఆదినారాయణ, కమ్మ వెంకటేష్, ముల్తానా నిషా (ముత్తు) జివిలిక విట్టల్ స్వామి, మైనార్టీ, యువజన, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి పేరుపై తప్పుడు కాగితాలు సృష్టించి భూమి కబ్జాలి!!

## - విలేకరి ముసుగులో ఉంటూ భూమి కబ్జా చేసిన వార్తా పత్రిక విలేకర్ కత్తి సైదయ్య





**త్రిపురారంఅక్టోబర్ 30 మనం న్యూస్:** ఇతను స్టాంపు వెండర్ కావడం వల్ల చాకచక్యంగా తప్పుడు మార్గంలో కాగితాలు సృష్టిస్తున్నాడు, భూమిలేని వారి దగ్గర భూమి కొన్నట్టుగా కాగితం సృష్టించిన ఘనుడు. 1974 సంవత్సరంలోనే సేల్ డీల్ రిజిస్ట్రేషన్ ద్వారా మమ్మద్ వహేదోద్దన్ సాహెబ్ దగ్గర తంగేళ్లపల్లి పార్వతమ్మ కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకుంది బాధితుడు గద్దల రామయ్య ఆరోపిస్తున్నాడు, కత్తి సైదయ్య మరియు అతని వదిన కోడలు కొడుకు నా యొక్క భూమిలో అక్రమంగా ప్రవేశించి సుమారు అరగంట భూమిని ఆక్రమించి ప్రారి గోడ నిర్మాణం చేయబోగా మేము మా భూమిలో ఎందుకు కడుతున్నావు అనగా మాపై దౌర్జన్యం చేసి తిరిగి అతనికున్న పలుకుబడితో మా పైనే కేసులు పెట్టించినాడు ఇదే విషయాన్ని పోలీస్ స్టేషన్లో మేము ఫిర్యాదు చేయగా అతను నకిలీ పత్రాన్ని సృష్టించి ఈ భూమి నాది అని పోలీస్ స్టేషన్లో సమర్పించినాడు ఈయన సృష్టించిన నా,కాగితం తన తండ్రి మొండి కత్తి లచ్చయ్య తంగళ్ళపల్లి పుల్లయ్య మాజీ సర్పంచ్ గారి దగ్గర ఆయన కొనుగోలు చేసినట్టుగా అతను వేలిముద్రతో ఒక కాగితాన్ని సృష్టించాడు పుల్లయ్య అనే అతనిపై ఒకటి రెండు సర్వే నెంబర్లు లపై పుల్లయ్య గారికి ఎలాంటి భూమి లేదు అతను చదువుకున్న వ్యక్తి అతను స్వయంగా రాసిన కాగితాలు కూడా నా దగ్గర ఉన్నాయి, కత్తి సైదయ్య స్టాంపు వెండర్ అవడం వల్ల చాకచక్యంగా, పాత కాగితాలు లపై పాత డేట్లు వేసి ఒక నకిలీ కాగితం సృష్టించి గ్రామపంచాయతీ రికార్డులో తప్పుడు కొలతలతో రికార్డులో కూడా ఎక్కించుకున్నాడు, ఇతను గతంలో పట్వారి దగ్గర గుమస్తాగా పని చేయడం వల్ల రెవెన్యూ రికార్డు లోని కొన్ని లుసుగులు తెలుసుకొని ఒకరి భూమి ఒకరికి పట్టాలు చేయిస్తూ భూమి వివాదాలను సృష్టించి తప్పుడు కేసులు పెడుతూ ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేస్తూ ఉంటాడు, ఇతను విలేకర్ కావటం వల్ల అధికారులు గానీ నాయకులు గానీ ఏమి చేయలే రూ,ఇతను అధికారుల దగ్గర మరియు కాంట్రాక్టర్ల దగ్గర డబ్బులు వసూలు చేస్తుంటాడు ఈ మధ్యకాలంలో మా ఊరిలోని సిసి రోడ్డు పోసిన కాంట్రాక్టర్కు ఫోన్ చేసి నేను విలేకరిని నాకు ఇస్తావా ఇయ్యవా అని కూడా బెదిరించాడు ఈ మధ్యకాలంలోనే ఇద్దరు పాలోల మధ్యల ఒక గుంట భూమి కోసం కోర్టుల చుట్టూ కూడా తిప్పి వాళ్ల మధ్య పంచాయతీ తెంపకుండా ఇతను పబ్బం గడుపుకుంటూ అందర్నీ బెదిరిస్తుం టాడు, ఇతను పెట్టిన భూమి వివాదాల మరియు తప్పుడు కేసులు ఎస్సీ ఎస్టీ కేసుల బాధ్యులు చాలామంది ఉన్నారు కానీ తనకి భయపడి ఎవరు చెప్పారు ఇతను పెట్టే భూ వివాదాల వల్ల కొంతమంది మా ఊరి గ్రామస్తులు పండే పొలాలు కూడా సంవత్సరాలు సంవత్సరాలు బీడులు పెట్టుకున్నారు.

## జై వీరారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**త్రిపురారం అక్టోబర్ 30 మనం న్యూస్:** నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం జి అన్నారం గ్రామం టిఆర్ఎస్ /బిఆర్ఎస్ సర్పంచ్ చిలుక సుభాష్ రెడ్డి,మాజీ సర్పంచ్ జాజుల పరమేష్,ఇరిగి వెంకన్న వార్డ్ మెంబర్,వార్డ్ మెంబర్ మల్లికంటి వెంకన్న ,వార్డ్ మెంబర్ బొంత కోటయ్య, మాజీ వార్డ్ మెంబర్ కిలారి నాగయ్య మరియు బిఆర్ఎస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు టిఆర్ఎస్/బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి. గ్రామ గౌరవ అధ్యక్షులు మెడ సంతోష్ రెడ్డి , గ్రామ అధ్యక్షులు చిత్రం నరేష్ ,చిలుక రవీందర్ రెడ్డి ,గ్రామ యువజన అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లిసాగర్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు జై వీర్ రెడ్డిలి వారిని కాంగ్రెస్ కండువా కప్పి సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు. లిచేరినవారులి చిలుక మధు సూధన్ రెడ్డి, కిలారి నాగయ్య యాదవ్,పాల్వాయి అంజయ్య, ఇరిగి శ్రీను,ఇరిగి నాగయ్య ,ఈట పరమేష్,రాగోజు శ్రీకాంత్ చారి ,ముప్పురి వెంకన్న,ఈట మధు,ఇరిగి వెంకన్న,కుంచం వెంకట్రరాములు , చిలుక సంపత్ రెడ్డి,చిలుక సతీష్ రెడ్డి, గ్రామ ,చిలుక రామ్ రెడ్డి ,మల్లికంటి మధు,మల్లికంటి నరేష్,ఎలిజాల రాము,చిలుక శంకర్ రెడ్డి, చింతమళ్ళ వెంకటయ్య ,ఎలిజాల బిక్షం ఈ కార్యక్రమంలోలి మండల అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,ఎంపీపీ సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ ధనవత్ ధన్ సింగ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి, టౌన్ ప్రసిడెంట్ అనుముల వెంకట్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి జానయ్య ,వైస్ ఎంపీపీ అవిరేండ్ల మట్టయ్య, ఎంపీటీసీ గట్టు యాదగిరి, ఎంపీటీసీ అనిల్ నాయక్, ఎంపీటీసీ రమణరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను,ఉప సర్పంచ్ పి బి శ్రీనివాస్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కసిరెడ్డి నరేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి బి రవి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అజీమ్ ,మండల మహిళ అధ్యక్షురాలు పద్మ ,సింగం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి బీసీ కాలనీలో ప్రచారం



**వలిగొండ, అక్టోబర్ 30 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ సోమవారం వలిగొండ పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీలో ఆయన సతీమణి కుంభం కిరణ్ జ్యోతి రెడ్డి ఇంటిట ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఆదరించి అనిల్ కుమార్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ఇక ప్రజలు వాళ్లను నమ్మే పరిస్థితిలో లేరని కాంగ్రెస్ను ఆదరించి గెలిపించడానికి అన్ని వర్గాల ప్రజలు సిద్ధమయ్యారని ఆమె అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్ని రంగాలలో పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు. ఈసారి ఈ ఎన్నికల్లో స్థానికేతర్లను తరిమేసి స్థానికులకు అవకాశం కలిపించి అత్యధిక మెజార్టీతో అనిల్ కుమార్ రెడ్డి గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇక కెసిఆర్ ప్రభుత్వం పతనం ఖాయమని ఆమె అన్నారు. ఈ ప్రచారంలో అనిల్ కుమార్ రెడ్డి తనయుడు కుంభం శ్రీరామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపిటిసి యశోద, నాయకులు బత్తిని సైదులు, ఆదిమూలం సోమేశ్, బత్తిని నాగేష్, వెంకటేష్, సతీష్, కృష్ణ, రమేష్, శివ, మత్స్యగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి



**మిర్యాలగూడ అక్టోబర్ 30 (మనం న్యూస్):** మంగళవారం మిర్యాలగూడ నియోజకవర్గంలోని ఎన్ఎస్పి క్యాంపు మైదానం లో జరగబోయే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను వేలాదిగా ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని మాడుగులపల్లి మండల బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ నాంపల్లి జగన్ మండల ప్రజలను కోరారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని, నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నల్లమోతు భాస్కర్ రావుని గెలిపించాలని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.. ఎన్నికల ముందు కాంగ్రెస్, బి జె పి చెప్పే మోసపూరిత హామీలను తెలంగాణ ప్రజలు నమ్మవద్దు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో సీట్లు అమ్ముకుంటున్నారనీ ఆ పార్టీ నేతలే విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో తెలుసుకోలేని పరిస్థితిలో ఆ పార్టీ నేతలు ఉన్నారని, సిపిఐ.. సిపిఎం నేతలు కాంగ్రెస్ పార్టీ ని నమ్మడం లేదని అన్నారు . బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ బిజెపి నుంచి కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి వివిధ పార్టీల నుంచి జాతీయ నాయకులే ముందుకు వస్తున్నారని అన్నారు. ఈసారి బిఆర్ఎస్ ప్రభుత్వం 100 సీట్లు తప్పకుండా గెలుస్తుంది అని సవాల్ చేశారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాణిక్ రావు టాక్రేను కలిసిన కుంభం



**వలిగొండ, అక్టోబర్ 30 (మనం న్యూస్):** మాజీ హెూం మంత్రి సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి నివాసంలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ మానిక్ రావు టాక్రే ను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ ను కలిశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అనిల్ కుమార్ రెడ్డిని ప్రకటించినందున మొట్టమొదటిసారిగా ఆయన కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్‌ని కోమటిగూడెం గ్రామస్తులు అడ్డుకున్నారు



**త్రిపురారం అక్టోబర్ 30 మనం న్యూస్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ని కోమటిగూడెం గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈరోజు కోమటిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రచారంలో భాగంగా కోమటిగూడెం గ్రామానికి రాగా ఈ గ్రామంలో 9 సంవత్సరాల నుంచి ఏ అభివృద్ధి పనులు చేయకుండా గ్రామానికి ఎందుకు వచ్చావని గ్రామస్తులు ఎమ్మెల్యేని అడ్డుకున్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి కట్టంగూర్ ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య రాజీనామా



**నల్గొండ అక్టోబర్ 30 (మనం న్యూస్)** కట్టంగూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జెల్లా ముత్తిలింగయ్య గారు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. తనతో పాటు మండలంలోని కట్టంగూర్ సర్పంచ్ చేనగాని సతీష్ నారెగూడెం ఎంపీటీసీ దుప్పల్లి జ్యోతి సైదులు ఎంపీటీసీ గారు మంగదుడ్ల శ్రీనివాస్ యాదవ్ ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా ప్రకటించారు గత ఐదు సంవత్సరాలుగా ప్రజాప్రతినిగా కనీస గౌరవం లేకుండా అనేక అసమానతలకు అవమానాలకు గురి చేస్తున్న విషయాన్ని బిఆర్ఎస్ అగ్రనాయకత్వాన్ని దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకపోయింది అయినప్పటికీ ఓర్చుకొని ఓర్పుతో పని చేస్తున్నప్పటికీ బిఆర్ఎస్ పార్టీలో నకిరేకల్ నియోజకవర్గ నాయకత్వం కనీసం మనుషులుగా నైనా గుర్తించలేనటువంటి దౌర్భాగ్యస్థితి నెలకొనడంతో మనోవేదనతో నేడు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నాం అని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన షేక్ చాంద్ పాషా

## - కండువా వేసి ఆహ్వానించిన కోమటిరెడ్డి

**నల్గొండ- అక్టోబర్ 30 (మనం న్యూస్)** నేషనల్ మైనారిటీ కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా తన అనుచర గణంతో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది . ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఆరు సూత్రాల పథకాన్ని అమలు చేస్తూ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పర్మినెంట్ చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కూడా ఇంకా టెంపర్వరి అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఏమిటని . వెంటనే అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చడం జరుగుతుంది ప్రభుత్వం రాగానే మొదటి ఫైలు పై సంతకం చేయడం జరుగుతుంది. ఆర్ టీ సీ ఉద్యోగుల యొక్క న్యాయమై న కోరికలను వెంటనే పరిష్కరించి మరియు ఎంతో కొంత పెన్షన్స్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం ప్రభుత్వ పెన్షన్ దారులకు సమయానుకూలంగా ఒకటో తారీఖున పెన్షన్ వాళ్ళ ఖాతాలో పడే విధంగా మరియు ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోవడంలో అహర్నిశలు కృషి చేస్తున్న ఉద్యోగుల పట్ల వారికి రావలసిన పిఆర్సి డిఏలు మరియు జీతభత్యాలు సకాలంలో చెల్లిస్తామని కాబట్టి ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వం యొక్క ఆచరణ సాధ్యం కానీ హామీలను బి ఆర్ ఎస్ పార్టీ ని తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషి చేయాలని మరియు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు బడుగు బలహీన వర్గాలకు ఎస్టీ ఎస్సీలకు సబ్సిడీ లోన్లు కూడా ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు కార్పొరేషన్లలో ఎలాంటి లోన్లు ఇవ్వడం లేదని విమర్శించారు. సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణకు సార్ధకత చేకూరడానికి మనమందరం సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రాయప్ప, పరమేష్, సయ్యద్ ,రహీం,గౌస్,సలీం, యాదగిరి, రమేష్, యూసుఫ్, పరమేష్, శంకర్,ఇసాక్, అస్మత్, నౌ సీన్, షఫీ,ఇమ్రాన్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభను సక్సెస్ చేయాలి..!

## -సభకు 70 వేల మంది తరలింపు..!

## - ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ అక్టోబర్ 30 (మనం న్యూస్) :** మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ మైదానంలో ఈనెల 31వ తేదీ మధ్యాహ్నం నిర్వహించే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ కు సీఎం కేసీఆర్ హాజరు కానున్నారని సక్సెస్ చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పిలుపునిచ్చారు. సోమవారం సభా స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా నల్గొండ జిల్లా దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామం నుంచి 30 మంది బీఆర్ఎస్ లో చేరగా వారిని పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాల అమలు, పాలన తీరుకు ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందేందుకు బీఆర్ ఎస్ కు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. సభకు 70 వేల మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, ఇతర నాయకులు ఉన్నారు.

# పద్మశాలి-సంఘం ప్రమాణ స్వీకారం



**చండూరు అక్టోబర్ 30 (మనం న్యూస్)** చండూరు పద్మశాలి సంఘం రాపోలు నారాయణ అధ్యక్షతన ఎన్నుకోబడిన నూతన పట్టణ పద్మశాలి సంఘం కార్యవర్గం ఈరోజు శ్రీ మార్కండేశ్వర దేవాలయంలో ఎన్నుకోబడిన వారిచే ప్రమాణ స్వీకారం రాపోలు నారాయణ చేయించినారు. గౌరవాధ్యక్షులుగా పులిపాటి ప్రసన్న అధ్యక్షులుగా శ్రీ గుర్రం బిక్షమయ్య ఉపాధ్యక్షులుగా జూలూరు ఆంజనేయులు గారు ఉన్న ధర్మేందర్ గారు గంజి యాదగిరి కార్యదర్శిగా శ్రీ గంజి శ్రీనివాసులు గారు సహాయ కార్యదర్శులుగా శ్రీ కర్నాటి మార్కండేయ గారు సరిపల్లి అంజయ్య గారు కోశాధికారిగా చిలుకూరు రామ్మూర్తి గారు ప్రచార కార్యదర్శిగా శ్రీ చిట్టిపోలు వెంకటేశం గారు కార్యవర్గ సభ్యులుగా కోమటి ఓంకారం రావిరాల ఓంకారం రావిరాల శ్రీను ఏల సుధాకర్ గారు చెరుపల్లి రమేష్ కర్నాట శ్రీనివాసులు రాపోలు సత్తయ్య చెరిపల్లి కృష్ణయ్య తిరందాసు గోపాల్ ఆనందం వీరేశం కలిగికొండ మహేష్ రుద్ర యాదగిరి గంజి వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేసినారు ముఖ్య అతిథులుగా ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ శ్రీ కోమటి వీరేశం గారు ఉభయ దేవాలయాల అధ్యక్షులు రావిరాల నగేష్ గారు కార్మిక సంఘం అధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అత్యవసర విభాగాలకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం

**చిట్యాల, అక్టోబర్ 30(మనం న్యూస్ ):** అత్యవసర విభాగాలకు సంబంధించిన సిబ్బందికి ఎన్నికల కమీషన్ ఈ క్రింది విభాగాలలో వారికి అవకాశం కల్పించి ంది. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండ ియా, ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ రైల్వే, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడి యా, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్, కుటుంబ ఆరోగ్య శాఖ, స్టేట్ ట్రాన్స్ పోర్ట్ కార్పోరేషన్, ఫుడ్ అండ్ సివిల్ సప్లయ్, బిఎస్ఎన్ఎల్, పోలింగ్ రోజున ఎన్నికల కమీషన్ ఆమోదం పొందిన మీడియా సిబ్బందికి, ఫైర్ సర్వీస్ శాఖల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ చేయుట కు అర్హులని వీరందరికీ ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినందున ఇట్టి శాఖలకు సంబంధించిన నోడల్ అధికారుల నుండి ‘12డి’ ఫారమ్ పొంది దరఖాస్తు చేసుకుని వినియోగిం చుకోవాలి.

## దుర్గమ్మ సన్నిధిలో మేతరి శోభారాణి యేసు

**చింతపల్లి అక్టోబర్ 30 (మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామ ఉపసర్పంచ్ మేతరి శోభారాణి యేసు కుటుంబ సభ్యులతో కలిసి విజయ వాడ దుర్గమ్మ మాతాను దర్శించుకుని సోమవారం ప్రత్యేక పూజలు చేపట్టారు.

# బీబీనగర్ మండలంలో పొలిటికల్ హీట్





## - చేరికలతో జోరు పెంచిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలు

**బీబీనగర్: అక్టోబర్30, (మనం న్యూస్) :** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, గూడూరు నారాయణ రెడ్డిలు అధికార పార్టీ బీఆర్ఎస్ నేతల చేరికలతో తమ జోరును పెంచారు. తాజాగా సోమవారం గూడూరు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు, యువకులు కాంగ్రెస్, బీజేపీ చేరగా, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మందడి వెంకట్ రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# మిర్యాలగూడ, వైరా స్థానాలు కేటాయించాలి..!

## మీడియా మీటింగ్‌లో రంగారెడ్డి

**మిర్యాలగూడ అక్టోబర్ 30 (మనం న్యూస్) :** దేశంలో బీజేపీని రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ఓడించాలన్న లక్ష్యంతో ఇండియా కూటమి పనిచేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ఉండాలని మాజీ ఎమ్మెల్యే జూలక రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సీపీఎం ఆఫీస్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సీపీఎం పార్టీలు రాజకీయ అవగాహన కుదుర్చుకున్నాయన్నారు. అందులో భాగంగా ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకునే సీట్లు సర్దుబాటు చేసుకోవాలన్నారు. 119 స్థానాల్లో ఇరు వామపక్షాలు పది స్థానాలను కోరగా అందులో నాలుగు స్థానాలు కేటాయిస్తామని ఒప్పందం కుదిరిందన్నారు. మిగిలిన 115 స్థానాలు వామపక్షాలు సంపూర్ణంగా కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో సీపీఎంకు మిర్యాలగూడ, వైరా స్థానాలను తప్పనిసరిగా కేటాయించాలన్నారు. వామపక్షాలకు కేటాయించిన సీట్లలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పూర్తిగా మద్దతు తెలపాలన్నారు. రెబల్‌గా పోటీ చేయకుండా కాంగ్రెస్ అధిష్టానం చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయంగా బిఆర్ఎస్ ను గద్దె దించేందుకు కాంగ్రెస్ నాయకులు కలిసి రావాలన్నారు. మేము అడిగిన సీటు తప్పనిసరిగా ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కూడా పనిచేయాలని సూచించారు. గత ఎన్నికల్లో తక్కువ ఓట్లతో కాంగ్రెస్ అనేక స్థానాలు కోల్పోయిందని ఆ విషయాన్ని గుర్తుంచుకొని వామపక్షలకు సంపూర్ణంగా మద్దతు తెలపాలని కోరారు. అప్పుడే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తుందని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాలు వీడి రాజకీయ విధానాల ప్రయోజనం కోసం పార్టీలు పని చేయాలన్నారు. పొత్తు విషయంలో కాంగ్రెస్ త్వరితగతంగా తేల్చాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరపల్లి వెంకటేశ్వర్లు గిరిజన సంఘ రాష్ట్ర నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, వరలక్ష్మి, పరశురాములు, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, రాంచంద్రు, దేశిరం నాయక్, పాల్వాయి రాంరెడ్డి, గోవింద్ రెడ్డి, ఏసు, వెనుధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**మనం మోత్కూర్** మోత్కూరు మండలం పాటిమట్ల, దాచారం గ్రామాల్లో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారియాదయ్య, తహసిల్దార్,ప్రసాద్, ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పో రెడ్డి మనోహర్ రెడ్డి, ఏ పీ ఓ కరుణాకర్, ఏ ఈ ఓ అశోక్, వి బి కె అధ్యక్షురాలు బండి మానస సంధ్య హమాలి అధ్యక్షులు శీల మల్లేష్, రైతులు సాయిలు, నరేందర్ రెడ్డి, తీగల రాజు బండి రవి, బండ అరుణమ్మ, దొండ రాజు, స్వర్ణ, రఘుపతి రెడ్డి, దామెర స్వామి,తదితరులు పాల్గొన్నారు.